# ప్రేమలేఖ



పొత్తూరి విజయలక్ష్మి



మా నాన్నగారు కీ॥శే॥ వల్లూరి వేంకట కృష్ణమూర్తి,

అమ్మగారు కీ॥శే॥ వల్లూరి సత్యవాణి గార్ల

**దివ్యస్మృతికి**

# ప్రేమలేఖ

నవల

**'శ్రీవారికి ప్రేమలేఖ'**

సినిమా మూలకథ

**పొత్తూరి విజయలక్ష్మి**

శ్రీ రిషిక పబ్లికేషన్స్
హైదరాబాదు

# ***Premalekha***

A Novel By **Pothuri Vijayalakshmi**

© P. Vijayalakshmi

*అక్టోబర్ 1982, చతుర మాసపత్రికలో ప్రచురితం*

*First Edition* : 2010

*Price* : Rs. **80/- $ 10**

*Sole Distribution* :

**Navodaya Book House**
opp : Arya Samaj Mandir
Kachiguda X Road
Hyderabad - 500 027
Ph : 040-2465 2387

*Book Production* :
**T. Muralidhar Gowd**

*Typeset* :
**K.B.T. Kondaiah**

*Printed at :*
**Karshak Art Printers**
(*Multicolour Printers & Designers*)

40-APHB, Vidyanagar, Hyderabad - 500 044

Ph : 040-2764 8261, 2765 3348

*Published by* :
**Pothuri Vijaya Lakshmi**
*Sri Rishika Publications*
Flat No. 201; Vikasini Apartments, 2-2-1121/3 & 3A,
New Nallakunta, Hyderabad - 500 044
Ph. No. 040-2763 7729

e-mail : pvlakshmi8@gmail.com

# కృతజ్ఞతలు

ఈ నా తొలి నవల 'ప్రేమలేఖ'ను ప్రచురించిన 'చతుర' పత్రిక వారికి–

ఉషాకిరణ్‌మూవీస్ నిర్మాత శ్రీ రామోజీరావుగారికి–

ప్రముఖ హాస్యరచయిత, సినీదర్శకులు స్వర్గీయ జంధ్యాలగారికి–

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌరసంబంధాల శాఖ వారికి–

ప్రముఖ చిత్రకారులు శ్రీ కె.వి. భీమారావుగారికి–

'పుస్తకరూపశిల్పి' శ్రీ తాళ్లపల్లి మురళీధరగౌడుగారికి, శ్రీకొండయ్య గారికి–

అందంగా అచ్చువేసిన కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్ వారికి–

నా రచనలను ఆదరిస్తున్న పాఠకులకు–

*– పొత్తూరి విజయలక్ష్మి*

# ప్రేమలేఖ

**మ**ధ్యాహ్నం పన్నెండున్నర అయింది. వేసవి ఎండ మండిపోతుంది. రోడ్లన్నీ ఖాళీగా వున్నాయి. 'ఎందుకొచ్చిన ఖర్మరా దేవుడా!' అనుకుంటూ విధిలేక తప్పనిసరిగా తిరుగుతున్న కొంతమంది తప్ప మిగతా అందరూ ఇళ్ళల్లోనే వున్నారు. కూల్ డ్రింకులు, సోడాలు, కొబ్బరి బోండాలకి మహా డిమాండ్‌గా వుంది. అలాంటి సమయంలో ఆ బాధ తెలిసే అవకాశం లేని ఏ.సి. రూంలో రివాల్వింగ్ ఛైర్‌లో కూర్చుని ఏవో పేపర్లు చూస్తున్నాడు ఆనందరావు.

మెల్లిగా శబ్దం చెయ్యకుండా తలుపు తెరుచుకుంది. అతని సెక్రటరీ మార్గరెట్ హైహీల్స్ శబ్దం రాకుండా మెల్లిగా నడుచుకుంటూ వచ్చి అతని ముందున్న పెద్ద టేబుల్‌మీద లెటర్స్ వుంచింది. ఒక సారి మార్గరెట్ వంక చూసి, ఆ లెటర్స్ అన్నీ చదివి చూసుకొని టకటక సంతకాలు పెట్టి అందించాడు. అందుకొని వెళ్ళి పోయింది మార్గరెట్.

తల ఎత్తి వాల్ క్లాక్ వైపు చూశాడు. ఒంటిగంట. మెల్లిగా లేచి తలుపు తెరుచుకుని బైటికి వచ్చాడు. అలవాటు ప్రకారం మార్గరెట్ టేబుల్ దగ్గర ఆగాడు. అతన్ని చూస్తూనే లేచి నిలబడి చిరునవ్వు నవ్వి ''ఇవిగోండి సార్'' అని అతని పర్సనల్ లెటర్స్ అందించింది.

''థాంక్యూ'' అనేసి లెటర్స్ జేబులో పెట్టుకుని టకటక మెట్లు దిగి కిందికి వచ్చాడు. అతన్ని చూడగానే బీడీ కాల్చుకుంటున్న డ్రైవర్ రంగస్వామి పరుగున

వచ్చి కారు తలుపు తెరిచి నిలబడ్డాడు. కార్లో కూర్చుని తాపీగా జేబులోని ఉత్తరాలు బైటికి తీశాడు ఆనందరావు. ముందర తండ్రి రాసిన కవరు విప్పాడు.

'చిరంజీవి ఆనందాయికి ఆశీస్సులు.

ఇక్కడ అంతా క్షేమం, నువ్వు క్షేమమని తలుస్తాను. నీకు బోలెడు సంబంధాలు వస్తున్నాయని ఇదివరలో రాసివున్నాను. నువ్వు ఏమీ సమాధానం రాయలేదు. నీ ఉద్దేశం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. నాకు నీ సంగతి బాగా తెలుసు. ఏదో గొప్ప చదువు చదివి, పెద్ద ఉద్యోగం చేస్తున్నానని నీ ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించాలని నువ్వనుకుంటే పొరపాటు పడ్డావనే చెప్పాలి. వెధవ ప్రేమలూ దోమలూ అంటావేమో! అలాంటి వేషాలు పనికిరావు. అవి మన ఇంటా వంటా లేవు. అలాంటి పోకిరీ వేషాలు ఏమీ వేయక మర్యాదగా నేను చెప్పినట్టు విని చూసిన సంబంధం చేసుకో. లేకపోతే నీ కాళ్లు విరగ్గొట్టి మరీ పెళ్ళి పీటలమీద కూర్చోబెట్టగలనని నీకు వేరుగా చెప్పనక్కర్లేదనుకుంటాను. కాబట్టి బుద్ధిగా రా... నాలుగు సంబంధాలు రెడీగా వున్నాయి. చూసి ఎంచుకో. పిచ్చి వేషాలు వెయ్యకు. వెంటనే సమాధానం రాయి. లేకపోతే నేనే వచ్చి అక్కడే నీ పెళ్ళి చేస్తాను. బాబిగాడు, వాడి భార్యా కులాసాగానే వున్నారని వాడి ఉత్తరం ద్వారా తెలిసింది. కామేశ్వరి, సూర్యం వాళ్ళ వూరిలో క్షేమం. వెంటనే సమాధానం రాయి.

నీ తండ్రి
పరంధామయ్య'

చదవడం ముగించి చెమట తుడుచుకున్నాడు ఆనందరావు. తండ్రిని చూస్తే అతనికి చచ్చే భయం. బి.ఇ. పాసయిన తర్వాత కూడా నలుగురిలో పెట్టి ముక్కచివాట్లు పెట్టేవాడు. ఖర్మ. అప్పుడు తీరికలేక వుత్తరం రాయలేదు. వెంటనే రాయాలి. లేకపోతే వెంటనే వచ్చి ఛాంబర్లోంచి గొడుగు మెడకి తగిలించి బైటికి లాగి 'అప్రాచ్యుడా... అంట్లవెధవా' అని గనక తిట్టాడంటే నానా గోల అయి నలుగుర్లోను పరువుపోతుంది.

తండ్రిని తల్చుకుని భయంగా జేబులు తడుముకున్నాడు. ఇంతలో కారు ఓ పెద్ద హోటలు ముందాగింది. దిగి లోపలికి వెళ్ళి ఎదురుగా వున్న రిసెప్షన్ పక్కనే నిలబడి ఓ ఇన్‌లాండ్ కవర్ తీసుకుని తండ్రి అడ్రసుకు ఉత్తరం రాసేశాడు.

డ్రైవరు రంగస్వామిని పిల్చి పోస్ట్‌లో పడేయమని చెప్పి ఏ.సి. డైనింగ్ హాల్లోకి అడుగుపెట్టాడు. లోపలంతా మసక వెలుతురు. చల్లగా, హాయిగా ఉంది. ప్రాణం లేచి వచ్చింది ఆనందరావుకి. 'ఏమిటో! ఏ.సి.కి అలవాటు పడిపోయాను' అనుకుంటూ వెళ్ళి ఖాళీగా ఉన్న ఓ బల్లముందు కూర్చున్నాడు. ఒక్క నిమిషం ఆగి మిగతా ఉత్తరాలు బయటికి తీశాడు. అక్క రాసింది ఒకటుంది వాటిల్లో.

చిన్నగా నవ్వుకుని, బల్లమీద పెట్టి లేచి వెళ్ళి వాష్‌బేసిన్ దగ్గర మొహం కడుక్కుని, రుమాలుతో తుడుచుకుంటూ వచ్చి కూర్చున్నాడు. సర్వర్ వచ్చాడు. "వెజిటేరియన్ స్పెషల్ మీల్" అన్నాడు ఆనందరావు. అతను వెళ్ళిపోతుంటే వెనక్కి పిల్చి "ఒక్క పది నిమిషాలు ఆగి తీసుకురా" అని చెప్పాడు.

అక్కయ్య ఉత్తరం చింపి చూశాడు.

పెద్ద ఉత్తరం. తన కష్టసుఖాలు మొరపెట్టుకుంది. గద్వాల చీర, రాళ్ళగాజులు తెచ్చిపెట్టమంది.

'నీకు పెళ్ళి సంబంధాలు చూస్తున్నారటకదా. ఒరేయ్ ఆనందూ! మా వూరి మేడ సాంబయ్యగారి కోడలు తమ్ముడి పెళ్ళికి ఆవిడకి ఆడబడుచు లాంఛనాలు ఇచ్చార్రా. చూస్తే కళ్ళు తిరిగిపోయాయనుకో. నేనేం వాటాలడిగానా? పొలాలడిగానా మనవాళ్ళని. పోనీలే, నీ పెళ్ళికి నాకు ఘనంగా లాంఛనాలు వచ్చేలా చూడరా ఆనంద్! ఏదో అక్కయ్యని, నాకు లేక కాదు. మా తమ్ముడి పెళ్ళికి ఇచ్చారని నలుగురికీ చూపించుకుంటాను. వెయ్యి నూటపదహార్లు, పట్టుచీర, వెండిబొట్టు పెట్టె, స్టీలు పానకం బిందె కావాలిరా నాకు. నోరు తెరిచి అడిగాను. మరి ఇక నీ ఇష్టం. నాన్న సంగతి నీకు తెలుసుగా. అన్నయ్యకి ఏదీ పట్టదు. కాస్త నువ్వే పట్టుపట్టాలి మరి. నీ ఆరోగ్యం జాగ్రత్త.

నీ అక్కయ్య

కామేశ్వరి'

చదువుకుని నవ్వుకున్నాడు ఆనందరావు. పాపం అమాయకురాలు. నా పెళ్ళికి దానికి కావల్సినవి అన్నీ కొనిపెట్టాలి అనుకున్నాడు.

సర్వర్ టేబుల్‌మీద మంచినీళ్ళ గ్లాసు, స్టీల్‌ప్లేట్ పెట్టాడు. మంచినీళ్ళు తాగి మిగిలిపోయిన మూడో ఉత్తరం తీశాడు. కవరు లేత గులాబీ రంగులో వుంది. మూడు నాలుగు పోస్టు ముద్రలున్నాయి. అటూ ఇటూ తిప్పి చూశాడు. 'ఒ.ఎ.రావు, మేనేజర్' అని వుంది. వెనక్కి తిప్పి చూశాడు. 'ఫ్రం సోనీ' అని రాసుంది.

'ఎవరా ఈ సోనీ!' అని ఆలోచించాడు. పేరు, అడ్రసు తనదే. కానీ సోనీ అనే పరియస్తులెవరూ లేరు. కవరు బరువుగా వుంది. సోనీ ఎవరబ్బా! ఒకవేళ "ఈ సందేశమును చదివినవారు వందసార్లు రాసిగానీ, అచ్చు వేయించిగానీ పంచిపెట్టవలెను. లేనిచో ప్రాణనష్టము వాటిల్లగలదు" అనే బాపతు ఏమన్నానేమో అనుకున్నాడు. సరేలే చదివితే సరిపోతుంది... అనుకుంటూ జాగ్రత్తగా చింపి లోపలి కాగితాలు బైటికి లాగాడు.

గులాబి రంగు సుతిమెత్తని కాగితాలు. సన్నగా వస్తున్న 'కునేగా' సెంటు పరిమళం. ఓ క్షణం దృష్టి మరల్చి ఎదురుగా పళ్ళెం వున్న చిప్స్ నాలుగు తీసి నోట్లో వేసుకుని ఉత్తరం విప్పాడు.

'ప్రియా!'

ఉలిక్కిపడ్డాడు ఆ సంబోధన చూసి కళ్ళు నులుముకుని మరో రెండు చిప్స్ నోట్లో వేసుకుని మళ్ళీ ఉత్తరంలోకి చూశాడు.

"ప్రియా... నా ప్రియతమా!

ఎన్నాళ్ళు నాకీ నిరీక్షణ?

ఎన్నాళ్ళు నాకీ విరహ వేదన?

శిలవంటి నీ మనసు నా ఆరాధనకు కరగటం లేదు.

అందుకే ఇలా ముఖాముఖి నా మనుసు తెలియజేస్తున్నాను.

నువ్వు దగ్గరలేని లోటు ప్రతిరోజు, ప్రతిగంట, ప్రతి నిమిషం, ప్రతిక్షణం నన్ను బాధపెడుతోంది కదా! మరి నీకు నా లోటు తెలియడం లేదా?

లేక నీకు నా మీద ప్రేమ లేదా?

వద్దు ప్రియా! ఆ ఆలోచనే భరించలేను. ఆ ఊహకే నా మనసు కుంగి పోతుంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1479**

* * *